రిపోర్టర్లు కావలెను
'ఆకాంక్ష' దినపత్రికలో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను
Web Site : akankshanews.com
M : akankshanewsdaily@gmail.com
ఆకాంక్ష డైలీ దినపత్రిక
స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను
ఎడిటర్ : పెనుగొండ సతీష్, సెల్ : 6333818121
చీఫ్ ఎడిటర్ దాట్ల జెమ్మిరెడ్డి సెల్ : 9059188532



T/TG/2024/0523/7229/1544

# ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక




రామాంజనేయ దస్తావేజు లేఖరి
రామగుండం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ఎదురుగ
డాక్యుమెంట్ రైటర్
రిజిస్ట్రేషన్లు, E.C లు, దస్తావేజుల నకల్, మార్కెట్ వాల్యు, మ్యారేజ్ రిజిస్ట్రేషన్లు చేయబడును.



పబ్లిష్ : తెలంగాణ | మంగళవారం 20 -05-2025 | సంపుటి ; 01 సంచిక :162 | ఎడిటర్ ; పెనుగొండ సతీష్ | పేజీలు ; 08 | వెల ; 5 రూ/-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla

# నల్లమల అభివృద్ధికి ప్రత్యేక కృషి

## గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు

- నల్లమల డిక్లరేషన్ ఆవిష్కరణ
- రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు
- ఇందిర సౌర గిరిజల వికాసం' పథకం ప్రారంభం
- నల్లమలను ఆదర్శంగా నిలుపుతానన్న సిఎం రేవంత్

అమ్రాబాద్,మే19(ఆకాంక్ష ): నల్లమల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పోడు భూములను వ్యవసాయానికి అనుకూలంగా మారుస్తున్నామని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో 'ఇందిర సౌర గిరిజల వికాసం' పథకాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా 'నల్లమల డిక్లరేషన్'ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజనుల సంక్షేమానికి రూ. 12,600 కోట్లతో పనులు చేపడతామని తెలిపారు. అనంతరం నల్లమల ప్రాంతం గురించి సీఎం ప్రసంగించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారని నాటి రోజులను సీఎం గుర్తు చేశారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే తన గుండె ఉప్పొంగిపోతోందన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రైతులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్

మిగతాది 2 లో...

# డిక్లరేషన్లు కాదు.. డెడికేషన్ కావాలి

## గతంలో ప్రకటించిన డిక్లరేషన్లు ఏమయ్యాయి

### కాంగ్రెస్ నల్లమల డిక్లరేషన్‌పై హరీష్ విమర్శలు



హైదరాబాద్, మే19 (ఆకాంక్ష ): ఆర్భాటంగా డిక్లరేషన్లు ప్రకటించడమే తప్ప.. అమలు చేసే డెడికేషన్ మాత్రం అస్సలు లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. అమలు చేస్తామన్న రైతు డిక్లరేషన్ ఆగమైపోయింది.. బీరాలు పలికిన బీసీ డిక్లరేషన్ దిక్కు లేకుండా పోయిందని.. ఇప్పుడు కొత్తగా నల్లమల డిక్లరేషన్ తెరమీదకు తీసుకొచ్చారని మండిపడ్డారు. పైన పటారం లోన లొటారం డిక్లరేషన్ల పేరిట దంబాచారమని సెటైర్ వేశారు. తాను నల్లమల బిడ్డనని గొప్పలు చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి.. తనను కలుసుకోవడానికి వచ్చిన అమాయక చెంచు బిడ్డలను అరెస్టు చేసి తన నిరంకుశ నైజాన్ని మరోసారి బయటపెట్టు-కున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేసి, చెంచు ఉద్యమ నాయకులను నిర్బంధించి నల్లమల డిక్లరేషన్ ప్రకటించడమే ప్రజా పాలనా అని ప్రశ్నించారు. ఎప్పటిలాగే రేవంత్ ప్రసంగంలో తెచ్చి పెట్టు-కున్న ఆవేశం తప్ప, కం-టె-ంట్ లేదు, కాం-టె-స్ట్ లేదని అన్నారు. ఆత్మస్తుతి పరనింద తప్ప, అక్కరకు వచ్చే ముచ్చట లేదని విమర్శించారు. అలవా-టైన ఊకదంపుడు ప్రసంగాన్నే అదే పనిగా దంచాడని అన్నారు. తమ పరిపాలన ప్రయోజానలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారని డబ్బా కొట్టు-కున్నడని

మిగతాది 2 లో...

# దోచుకోవడం తప్ప రాష్ట్రానికి చేసిందేమిటి

## విద్యుత్ ఛార్జీలతో ప్రజల నడ్డి విరిచారు

### జగన్ తీరుపై మండిపడ్డ జివి



గుంటూరు, మే19 (ఆకాంక్ష ): జగన్‌కి తండ్రి వైఎస్ రాష్ట్రాన్ని దోచుకోవడం మాత్రమే నేర్పారని, నాయ్యకత్వ లక్షణాలు బోధించలేదని ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు విమర్శించారు. జగన్ పాలనలో రాష్ట్రాన్ని లూటీ చేసి దోచుకున్నారని అన్నారు. అవినీతిపరులే నేడు నీతులు బోధిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో సాగునీటి రంగంతో సహా అనేక రంగాల్లో అభివృద్ధి తిరోగమనంలో సాగిందన్నారు. హేతుబద్దత లేకుండా రాష్ట్రాన్ని విభజించిన తరవాత చంద్రబాబు అహోరాత్రులు కష్టపడుతూ ఎపిని ముందుకు తీసుకుని పోగా, దానిని వెనక్కి నెట్టే యత్నాల్లో జగన్ ఐదేళ్ల పాలన సాగిందని అన్నారు. తిరి గాడిలో పెట్టి అభివృద్దిలో పరుగెత్తిస్తున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తున్న దశలో జగన్‌కి ఏమైనా అభిమానం ఉంటే తగిన విధంగా సహకారం అందించాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని అన్నారు. గత పదేళ్లలో చెరువులు ఆక్రమించుకుంటే తెలుగుదేశం ప్రభుత్వం ఇప్పుడు తిరిగి అభివృద్ధి చేస్తోందని గుర్తు చేశారు. జగన్ పోలవరం సహా అన్నింటిని వెనక్కి మళ్లేంచే యత్నాలతో ఎపిని అధోగతి పాలు

మిగతాది 2 లో...

# కబ్జాదారుల పీడ వదిలించిన హైడ్రా

## డైమండ్ ఎస్టేట్ లే ఔట్‌లో ఆక్రమణల కూల్చివేత

### కోర్టు తీర్పు మేరకు చర్యలు తీసుకున్న అధికారులు

హైదరాబాద్ మే19 (ఆకాంక్ష ): భాగ్యనగరంలో మరోసారి హైడ్రా కూల్చివేతలు కొనసాగాయి. హైదర్‌నగర్ లో ఉద్రిక్తతల నడుమ హైడ్రా కూల్చివేతలు జరిగాయి. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేసారు. దీంతో స్థానికులు, హైడ్రా సిబ్బందికి వాగ్వాదం నెలకొంది. హైదర్‌నగర్‌లో భారీగా పోలీసులు మోహరించారు. కూకట్‌పల్లి





పరిధి హైదర్‌నగర్‌లోని డైమండ్ ఎస్టేట్ లేఅవుట్‌ను ఆక్రమణదారుల

మిగతాది 2 లో...

# ప్రమాదస్థలిని ఎందుకు సందర్శించలేదు

## ప్రజల ప్రాణాలపై కూడా దృష్టి పెట్టరా • ఎసిఎం రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్, మే19 (ఆకాంక్ష ): అందాల పోటీలకే కాదు సామాన్య ప్రజలకు కడా రక్షణ కల్పించాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు.



పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాద ఘటన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కెటిఆర్ ఫైరయ్యారు. అందాల పోటీల మీద పెట్టే ఖర్చు.. ప్రజల ప్రాణాలు కాపాడడానికి కూడా పెట్టాలని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘటనా స్థలానికి వచ్చి బాధితులను పరామర్శించాలని డిమాండ్ చేశారు. పాతబస్తీలో ఆదివారం జరిగిన అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో సోమవారం అగ్ని ప్రమాద ప్రదేశానికి వెళ్లి కెటిఆర్

మిగతాది 2 లో...

# నల్లమల డిక్లరేషన్ చారిత్రాత్మకం

- గిరిజనుల జీవితల్లో వెలుగులు నింపేది
- వెయ్యికోట్లతో రాజీవ్ యువవికాస్ ప్రారంభం
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

అమ్రాబాద్, మే19 (ఆకాంక్ష ): భూమి కోసం ఈ గడ్డపై పోరాటాలు జరిగాయని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది అని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభ బహిరంగ సభలో డిప్యూటీ-సీఎం ప్రసంగించారు. నల్లమల డిక్లరేషన్ సందర్భంగా భట్టి మాట్లాడుతూ..సంక్షేమం కోసం తెచ్చిన గొప్ప కార్యక్రమం ఇదని, అటవీ సంపద ఫలాలు పూర్తిగా గిరిజనులకే దక్కాలని చెప్పారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజన కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, భూములే కాదు వాటిని చదును చేసేందుకు నిధులు ఇస్తున్నామని



తెలియజేశారు. కాంగ్రెస్ ప్రతి పైసా ప్రజలకే ఖర్చు చేస్తోందని, నిత్యం ప్రజల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో

మిగతాది 2 లో...

# ఆపరేషన్ సిందూర్‌తో పాక్ కుయుక్తులు

## స్వర్ణదేవాలయంపై దాడికి యత్నం

### తిప్పకొట్టిన భారత సైన్యం వీడియోలు విడుదల చేసిన ఆర్మీ



న్యూఢిల్లీ, మే19 (ఆకాంక్ష ): పాకిస్తాన్ దాష్టీకాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నారు. భారత దేశంలో ప్రార్థనామందిరాలు, ఆలయాలపై దాడులు చేయడం ద్వారా అంతర్గత విభేదాలకు తెరలేపాలని చూసింది. ఇటీవలి దాడుల్లో ఇదే లక్ష్యంగా భారత్‌లో ప్రముఖ స్థలాలపై డ్రోన్ దాడులకు తెగించింది. ఇందులో స్వర్ణదేవాలయం కూడా ఉన్నట్లు సైనికాధికారులు ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ ను జీర్ణించుకోలేని పాకిస్థాన్.. మనదేశం మీదకు క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ తర్వాత అక్కసుతో పంజాబ్‌లో అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయాన్ని లక్ష్యంగా చేసుకుందని మేజర్ జనరల్

మిగతాది 2 లో...

# కాల్పుల విరమణలో అమెరికా పాత్ర శూన్యం

## పార్లమెంటరీ కమిటీకి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వివరణ

న్యూఢిల్లీ, మే19 (ఆకాంక్ష ): భారతదేశం-పాకిస్థాన్ కాల్పుల విరమణలో అమెరికా పాత్ర లేదని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ సోమవారం పార్లమెంటరీ కమిటీకి చెప్పారని ఓ కథనం తెలిపింది. సైనిక చర్యలను నిలిపివేయాలనే నిర్ణయం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక స్థాయిలో తీసుకున్నారని మిస్రీ నొక్కిచెప్పారని పార్లమెంటరీ వర్గాలు తెలిపినట్లు- పేర్కొంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్-పాక్ వివాదాన్ని ఆపడంలో తన పాత్ర గురించి పదే పదే ప్రస్తావించారు. ట్రంప్ వాదనలపై ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో మిస్రీ ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ కనీసం ఏడుసార్లు కాల్పుల విరమణకు దోహదపడ్డానని బహిరంగంగా చెప్పుకున్నారు. ఈ అంశంపై

# ఆశ్రయమివ్వడానికి...భారత్ ధర్మసత్రం కాదు

## శ్రీలంక శరణార్థి అభ్యర్థనను తోసిపుచ్చిన సుప్రీం

న్యూఢిల్లీ,మే19(ఆకాంక్ష ): ప్రపంచంలోని అందరికీ ఉచితంగా ఆశ్రయం ఇవ్వడానికి భారతదేశం ధర్మశాల కాదని సుప్రీంకోర్టు సోమవారం నాడు కీలక వ్యాఖ్యలు చేసింది. శరణార్థిగా తనకు ఇండియాలో ఆశ్రయం ఇవ్వాలని శ్రీలంక జాతీయుడు ఒకరు చేసిన అభ్యర్థనను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది.

మిగతాది 2 లో...



# ప్రజా సమస్యల పరిష్కారమే విజన్ ఏ 2047 లక్ష్యాల సాధనలో తొలిమెట్టు.

## సమస్యకు తప్పక పరిష్కారం లభిస్తుందనే భరోసా అధికారులు కల్పించాలి






- నిబద్ధతతో, నాణ్యతతో అర్జీలను పరిష్కరించాలి
- అర్జీల పరిష్కారంలో సంతృప్తి అనేది అత్యంత ప్రధానం
- అర్జీల పరిష్కారంలో అలసత్వం చూపితే కఠిన చర్యలు తప్పవు

**జగ్గయ్యపేట, ఆకాంక్ష** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందిన అర్జీల పరిష్కారంలోనూ.. సంక్షేమం, అభివృద్ధిలోనూ జిల్లాను నెంబర్ 1గా నిలిపేందుకు అధికారులు కృషిచేయాలని, ప్రతి అర్జీని సకాలములో నాణ్యవంతంగా పరిష్కరించాలని.. విజన్ ఏ 2047 లక్ష్యాల సాధనలో ప్రజా సమస్యల పరిష్కారమే తొలి మెట్టని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ప్రతి సోమవారం నిర్వహించే జిల్లాస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం జగ్గయ్యపేట బి. కన్వెన్షన్ లో నిర్వహించారు. శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)తో కలసి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. నందిగామ డివిజన్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం విజయవాడలో జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని.. అయితే వేసవి నేపథ్యంలోనూ అదేవిధంగా డివిజన్ స్థాయిలో కూడా ప్రణాళిక ప్రకారం జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమాలను నిర్వహించాలనే ఉద్దేశంతో సోమవారం జగ్గయ్యపేటలో జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. నిర్దిష్ట గడువులోగా సమస్యను పరిష్కరించడం ఎంత ప్రధానమో అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కరించడం అంతే ప్రధానమని, అర్జీల పరిష్కార సంతృప్తి స్కోర్ ను పెంచేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. రెవెన్యూ సమస్యలకు సంబంధించి అధిక అర్జీలు అందుతున్నాయని వీటిపై ప్రత్యేక దృష్టిసారించి పరిష్కరించాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి పీజీఆర్ఎస్ కార్యక్రమంపై ప్రత్యేకంగా దృష్టి సారించారని క్రమం తప్పకుండా ప్రతి అంశంపైనా సమీక్ష నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తహసీల్దార్లు ఎంపీడీవోలు, సర్వేయర్లు తదితరులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులు సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.సమస్య పరిష్కార సామర్థ్యం అనేది పాలనపై ప్రజల్లో విశ్వాసం పెంచుతుందని, ప్రతి అర్జీని పారదర్శకత, జవాబుదారీతనంతో పరిష్కరించాలన్నారు. కార్యాచరణ నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, నందిగామ ఆర్డీవో కె. బాలకృష్ణ, డి.ఆర్.డి.ఎ పీడీ ఏఎన్వీ నాంచారరావు, డీపీవో పి.లావణ్య కుమారి, డీఎస్పీలు ఏబీజీ తిలక్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి: శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రజల సమస్యలను సావధానంగా విని.. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వరం పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని.. నియోజకవర్గ ప్రజలు విజయవాడ వెళ్లనవసరం లేకుండా సోమవారం జగ్గయ్యపేటలో జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా ఆనందం కలిగిస్తోందని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న అనంతరం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ విలేకరులతో మాట్లాడుతూ వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారుల సమక్షంలోనే అర్జీలు స్వీకరించి వాటి తక్షణ పరిష్కారానికి జిల్లా అధికార యంత్రాంగానికి స్పష్టమైన మార్గనిర్దేశం చేయడం జరిగిందన్నారు. పెన్షన్ల మంజూరు, ఇంటి స్థలం మంజూరు, ఉపాధి కల్పన తదితరాలపై ప్రజలు అర్జీలు సమర్పించడం జరిగిందని.. నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలిపారు. అనంతరం శాసనసభ్యులు బీ కన్వెన్షన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చెత్త నుంచి సంపద సృష్టి, వర్మీ కంపోస్ట్, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ స్టాళ్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# పంట కాలువలకు భారీగా నిధులు విడుదల

## తూటి కాడ, గుర్రపుడెక్క తొలగింపు పనులకు రూ.రెండు కోట్ల 25లక్షలు మంజూరు

**రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడుకు ధన్యవాదములు**



**అవనిగడ్డ, ఆకాంక్ష :** నియోజకవర్గంలోని పంట కాలువల్లో తూటి కాడ, గుర్రపుడెక్క తొలగింపు పనులకు రూ.2,25,09,000 మంజూరు అయినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. ఆపరేషన్ అండ్ మైంటెనెన్సు పనుల్లో భాగంగా విడుదల అయిన నిధుల వివరాలు సోమవారం ఆయన ఒక ప్రకటనలో వివరించారు. ప్రాజెక్టు కమిటీ పరిధిలోని కేఈబీ కెనాల్ పరిధిలో ఆరు పనులకు రూ. 26,85,000లు, డిస్ట్రిబ్యూటరీ కమిటీల పరిధిలో పది పనులకు రూ.49,34,000లు విడుదల అయినట్లు తెలిపారు. ఈ నిధులతో పీసీ, డీసీల పరిధిలోని ప్రధాన పంట కాలువలు కేఈబీ కెనాల్, దివి మెయిన్ కెనాల్, పెద్దయాదర ఛానల్, కోడూరు ఈస్ట్ ఛానల్ డైరెక్ట్, నాగాయలంక సౌత్ ఛానల్ డైరెక్ట్ ప్రధాన పంట కాలువల్లో తూటి కాడ, గుర్రపు డెక్క తొలగింపు పనులు చేయనున్నట్లు తెలిపారు.సాగు నీటి సంఘాల పరిధిలో 33పనులకు రూ.1,48,90,000లు మంజూరు అయినట్లు వివరించారు. శ్రీకాకుళం టీసీ పరిధిలో పనులకు రూ.2.23 లక్షలు, ఘంటసాల టీసీ పరిధిలో పనులకు రూ.4.20 లక్షలు, పాపవినాశనం టీసీ పరిధిలో పనులకు రూ.2.80 లక్షలు, చిట్టూర్పు టీసీ పరిధిలో పనులకు రూ.4.70లక్షలు, వక్కలగడ్డ టీసీ పరిధిలో పనులకు రూ.3.80 లక్షలు, లక్ష్మీపురం టీసీ పరిధిలో పనులకు రూ.4.10 లక్షలు, కే.కొత్తపాలెం టీసీ పరిధిలో పనులకు రూ.మూడు లక్షలు, మంగళాపురం టీసీ పరిధిలో పనులకు రూ.5.38 లక్షలు, మోపిదేవి టీసీ పరిధిలో పనులకు రూ.6.80 లక్షలు, పెద్దకళ్లేపల్లి టీసీ పరిధిలో పనులకు రూ.4.90 లక్షలు, ఉత్తర చిరువోలులంక టీసీ పరిధిలో పనులకు రూ.2.70 లక్షలు, మోదుమూడి టీసీ పరిధిలో పనులకు రూ.5.70 లక్షలు, వీ.కొత్తపాలెం టీసీ పరిధిలో పనులకు రూ.5.20 లక్షలు, విశ్వనాధపల్లి టీసీ పరిధిలో పనులకు రూ.7.10 లక్షలు, సాలెంపాలెం టీసీ పరిధిలో పనులకు రూ.6.50 లక్షలు, కోడూరు టీసీ పరిధిలో పనులకు రూ.5.20 లక్షలు విడుదల అయినట్లు వివరించారు. నీటి సంఘాల ఆధ్వర్యంలో జరిగే ఈ పనులను నెలాఖరులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఆయా పనులు సక్రమంగా జరిగేలా రైతులు కూడా శ్రద్ధ చూపాలని కోరారు. ఈ నిధులు మంజూరు చేసిన రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. నీటి సంఘాల వారు వెంటనే ఈ పనులు ప్రారంభించాలని సూచించారు.

# రాధా రంగా మిత్రమండలి కార్యాలయ ప్రారంభోత్సవం

**చిలకలూరిపేట, ఆకాంక్ష :** నియోజకవర్గ స్థాయిలో, పట్టణంలోని రైతు బజార్ వెనుక గల కాంప్లెక్స్ నందు రెండు తెలుగు రాష్ట్రాల రాధా రంగా మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షులు చెలికొండ ధర్మారావు అలియాస్ బుల్లెట్ ధర్మారావు ఆదేశాల ప్రకారం నేడు పట్టణంలో రాధా రంగా మిత్రమండలి నూతన కార్యాలయం చిలకలూరిపేట నియోజకవర్గ రాధా రంగా మిత్రమండలి కన్వీనర్ అచ్చుకోల మురళీకృష్ణ ఆధ్వర్యంలో కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల వారి కోసం వారి అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించి ఎన్నో త్యాగాలను ,మరెన్నో ఉద్యమాలను చేపట్టినటువంటి రాధా రంగ ప్రజల హృదయాల్లో నిలిచిపోయే నాయకులన్నారు. ఆయన అడుగుజాడల్లోనే ఈ మిత్ర మండలి కార్యాచరణను రాబోయే కాలంలో ఎన్నెన్నో మంచి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా పేద విద్యార్థులకు, నిరుపేదలకు కుల మతాలకు పార్టీలకు అతీతంగా తమ మిత్రమండలి సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా త్వరలో నియోజకవర్గస్థాయిలో కమిటీ నియామకాలను నియమించినట్లుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎం రాధాకృష్ణ, జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర కాపు నాయకులు మల్లెల శివ నాగేశ్వరావు, బీసీ రాష్ట్ర నాయకులు కస్తూరి వెంకటేశ్వర్లు, పల్నాడు జిల్లా ఎస్సీ నాయకులు అందెల శౌరి, జనసేన పార్టీ నాయకులు గోవిందు గణేష్, గిరిజన సంఘం నాయకులు శ్రీను నాయక్, రాష్ట్ర కాపునాడు నాయకులు తోట శ్రీనివాసరావు, అంకిరెడ్డి రమేషు, వట్టెం శ్రీనివాసరావు, ఏనుగుల వెంకటేశ్వర్లు, తోట సతీష్, తదితరులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.



# కార్యకర్తలకు కొండంత అండ ఎమ్మెల్యే గద్దె:టీడీపీ యువ నాయకులు గద్దె హేమాన్స్



**పటమట, ఆకాంక్ష:** ఆపదలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ వారికి ఆర్థిక సహాయాలు అందించి కార్యకర్తలకు కొండంత అండగా నిలుస్తున్నారని టీడీపీ యువ నాయకులు గద్దె హేమాన్ష్ అన్నారు. సోమవారం ఉదయం తూర్పు నియోజకవర్గం పరిధిలోని ముగ్గురికి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధుల నుంచి అందించిన రూ. 30 వేల ఆర్థిక సహాయాన్ని టీడీపి యువ నాయకులు గద్దె హేమాన్ష్ వారి ఇళ్ళకు వెళ్ళి బాధితులను పరామర్శించి ఆయా సహాయాలను అందజేశారు. ఈ ఆర్థిక సహాయాలను 14వ డివిజన్ కు చెందిన టీడీపీ బూత్ కన్వీనర్ సగ్గుర్తి ముక్తేశ్వరరావు బ్లడ్ క్యాన్సర్ వైద్యం నిమిత్తం రూ.15 వేలు, 6వ డివిజన్ కు చెందిన వైశ్యరాజుల శంకరరావుకు యాక్సిడెంట్ కాగా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు, అలాగే 18వ డివిజన్ కు చెందిన మిరియమ్మకు మందుల నిమిత్తం రూ. 5 వేలు అందజేశారు.ఈ సందర్భంగా గద్దె హేమాన్ష్ మాట్లాడుతూ కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా గద్దె రామమోహన్ కుటుంబం అన్ని వేళలా అండగా ఉంటారని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి అండ కార్యకర్తలు అయితే వారికి అండ గద్దె రామమోహన్ అని తెలిపారు.ఈ కార్యక్రమాలలో నర్రా కిషోర్, గరికిపాటి బద్రి, పడాల గంగాధర్, వేముల దుర్గారావు, మొకర గురునాథం, కర్నా రమేష్, సప్పా శ్రీను, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, బాలికల భద్రతకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది:డీజీపీ హరీష్ కుమార్ గుప్తా



**మంగళగిరి, ఆకాంక్ష:** గడచిన 10 నెలల్లో పోక్సో , వరకట్న హత్యలు, మహిళల హత్యలు, రేప్ మరియు గ్యాంగ్ రేప్ కేసుల్లో 169 మంది నిందితులకు న్యాయస్థానాలు కఠిన శిక్షలు విధించడం జరిగిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. మహిళలు, బాలికల భద్రతకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. మహిళలపై జరిగే వ్యవస్థీకృత నేరాలను అరికట్టడానికి ఐజీపీ రాజకుమారి నేతృత్వంలో “ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్” ఏర్పాటు చేసినట్లు తెలిపారు.


### శక్తి యాప్:

మహిళల భద్రతకై అత్యంత అధునాతన ఫీచర్లు కలిగిన “శక్తి యాప్” ఇపుడు హిందీ, ఇంగ్లీష్ భాషల్లో యూజర్లకు అందుబాటులో ఉండటంతో పాటుగా %ూశ్రీఖమ్‌శీతీవ (ూూఅ౦తీశీఱఅ ్రాష్ట్రశీఅవ%) మరియు %×ూూ (ూజూజూశ్రీవ ్రాష్ట్రశీఅవ%) నుండి యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. శక్తి యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 1,52,16,440 మంది శక్తి యాప్ ను తమ మొబైల్ లో డౌన్ లోడ్ చేసుకోవడం జరిగిందన్నారు. అత్యవసర సహాయం కోసం (%ూూూ%) 11,60,146 మంది కాల్ చేయగా వీటిలో 34,192 తక్షణమే స్పందించవలసిన కాల్స్ గా నమోదు చేసుకొని, 3,193 %ఖీ×=%లు నమోదు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఈ యాప్ ద్వారా 242 ఫ్యామిలీ కౌన్సిలింగ్ రిక్వెస్టులు, సేఫ్ ట్రావెల్ కోసం 160, తప్పిపోయిన పిల్లల కోసం 18 మంది ఈ యాప్ ద్వారా రిపోర్టు చేయడం జరిగిందన్నారు.

### శక్తి టీమ్స్:

మహిళల భద్రతకై రాష్ట్రవ్యాప్తంగా ఐజీ స్థాయి అధికారి నేతృత్వంలో 164 శక్తి టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ శక్తి టీమ్ లు మహిళా భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ మఫ్టీలో నిరంతరం పహారా కాస్తున్నాయన్నారు. మహిళలపై తరచూ నేరాలు జరిగే 900 హాట్ స్పాట్స్ ను గుర్తించడం జరిగిందన్నారు. ఈ హాట్ స్పాట్ ల మీద నిరంతరం నిఘాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శక్తి యాప్ యొక్క ఆవశ్యకత, ప్రాధాన్యత, ఉపయోగాల గురించి అవగాహన కల్పిస్తూ రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లు, పబ్లిక్ ప్రదేశాలు మరియు గ్రామీణ ప్రాంతాల మహిళలకు విస్తృతస్థాయిలో 12,119 అవగాహన శిబిరాలు “ శక్తి టీమ్స్” నిర్వహించి 17,665 ప్రాంతాలను సందర్శించడం జరిగిందన్నారు. మహిళలపై “ఈవ్ టీజింగ్” కు పాల్పడే 254 మందిని గుర్తించడం జరిగిందని తెలిపారు. వీరి మీద నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మహిళల పట్ల పురుషుల్లో గౌరవభావం పెంపొందేందుకు మార్గదర్శకాలు రూపొందించడంతో పాటుగా, స్కూళ్లు, కాలేజీల స్థాయి నుండే జండర్ సెన్సిటివిటీపై అవగాహన కల్పించాలని అన్నారు. మహిళలపై జరిగే హింస, లైంగిక దాడులు, వేధింపులకు వ్యతిరేకంగా చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటుగా మహిళా సాధికారితకు పెద్దపేట వేయాలన్నారు.

# దొంగతనం కేసులో ముద్దాయిలని అరెస్ట్ చేసిన చిలకలూరిపేట రూరల్ సర్కిల్ పోలీసులు



**చిలకలూరిపేట ,ఆకాంక్ష:** పట్టణంలో జిల్లా ఎస్పీ కే శ్రీనివాసరావు, డీఎస్పీ నాగేశ్వరరావు పర్యవేక్షణలో రూరల్ సీఐ సుబ్బ నాయుడు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి ముద్దాయిల అనువాదం గుర్తించి దర్యాప్తు చేసి ముద్దాయిలని పసుమర్రు గ్రామం గొర్రెల మండి వద్ద సోమవారం రెండు గంటలకు అరెస్టు చేశారు. ముద్దాయిల వద్ద నుండి బంగారం వెండి మరియు హారాలను, ఉంగరాలను , రాగి కాగులను సుమారుగా 34 లక్షల రూపాయల పిలువగల వస్తువులను రికవరీ చేశారు. ఈ కేసును చాకచక్యంగా చేయించిన సీఐ సుబ్బనాయుడుకు ఎస్సై జి అనిల్ కుమార్ కు సిబ్బంది ఏఎస్ఐలు డిరోషిబాబు జి సుబ్బారావు హెడ్ కానిస్టేబుళ్లు కే దేవరాజు జె శ్రీధర్ బీసీలు ఎం ఇర్మియా బి అశోక్ మరియు హెచ్చి మధుబాబులను జిల్లా ఎస్పీ అభినందించారు.

## 21న డీఈఓ కార్యాలయ ముట్టడి



**చిలకలూరిపేట ,ఆకాంక్ష:** ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో 21వ తేదీ బుధవారం జరిగే ఉమ్మడి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాలు ముట్టడి కార్యక్రమం జయప్రదం చేయాలని స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు కోరారు. ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల పై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి మారాలని ఉపాధ్యాయ సంఘాల ప్రధాన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 21వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి 13 జిల్లాల్లో డీఈఓ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కే కోటేశ్వరరావు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి, ఏపీటీఎఫ్ 1938 జిల్లా అధ్యక్షులు బి సంపత్ బాబు హెచ్ఎం అసోసియేషన్ అధ్యక్షులు బి,వెంకటేశ్వర్లు, పి ఆర్టియు నాయకులు షేక్ ఖాజావలితెలిపారు,ప్రాథమిక పాఠశాలల పిఎస్ హెచ్ఎం పోస్టును ప్రాథమిక పాఠశాల లో పనిచేస్తున్న సెకండ్ గ్రేట్ టీచర్ కి ప్రమోషన్ ద్వారా వర్తింపజేయాలని, హై స్కూల్స్ లో 1:45 నిష్పత్తిని కొనసాగించాలని తదుపరి మరొక సెక్షన్ ఏర్పాటు చేయాలని, సెకండరీ గేట్ టీచర్లకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని బేసిక్ ప్రైమరీ పాఠశాల కూడా ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, గత 34 సమావేశాల్లో రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఎటువంటి పరిష్కారం చేయలేనందున విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ తో ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు, ఈ సమావేశంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు పోటు శ్రీనివాసరావు వినుకొండ అక్కయ్య కే తిరుపతి స్వామి ,వెంకటేశ్వరరావు. షేక్ మస్తాన్వలి. మేకల కోటేశ్వరరావు బిజెపి ప్రకాష్ ఈ శివరామకృష్ణ, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు. చిలకలూరిపేట బ్రాందీ శాసన ఆధ్వర్యంలో చిలకలూరిపేట పట్టణం ఎడ్లపాడు చిలకలూరిపేట నాదెండ్ల మండలాల నుంచి అత్యధికంగా ఉపాధ్యాయులు హాజరయ్యాలా ప్రతి ఒక్కరు చర్యలు చేపట్టాలని తెలిపారు, ఉపాధ్యాయ ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారంఅవుతాయని తెలుసుకోవాలని కోరారు.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమం




**తనకల్లు, ఆకాంక్ష:** సోమవారం తనకల్లు మండలంలో అంబేద్కర్ సర్కిల్ నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను కొనసాగిస్తామంటూ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎం శివన్న మాట్లాడుతూ ఆయన ఆశయాలు ఎల్లప్పుడూ కొనసాగించాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎం శివన్న రైతు సంఘం రమణ సిఐటియు ఒంటెద్దు వేమన్న వ్యవసాయ కార్మిక సంఘం వెంకట్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందన విజయతలకు బహుమతులు ప్రధానోత్సవం చేసిన కూటమి నేతలు



**ఘంటసాల, ఆకాంక్ష:** కృష్ణాజిల్లా ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో శ్రీకాకుళం యువత ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. టోర్నమెంట్ టోర్నమెంట్ ఆఖరి రోజు ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర తెలుగు యువత నాయకులు, ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), పాపవినాశనం టీడీపీ నేత కుంపటి చిట్టిబాబు, గ్రామ టీడీపీ అధ్యక్షులు దాసం రామకృష్ణ, తెలుగురావుపాలెం మాజీ సర్పంచ్ ఆరుంబాక రవి, హాచియా, కొల్లిపర అర్జునరావు, పిన్నమనేని దినేష్, జీళ్ళ శ్రీనివాస్ లు తదితరులు పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ పోటీలల్లో గెలుపొందిన విజేతలకు ప్రైజ్ మనీ మరియు షీల్డ్ లు అందజేయడం జరిగింది.ప్రథమ బహుమతి గుత్తికొండ ఛారిటబుల్ ట్రస్ట్ గుత్తికొండ కళ్యాణ్ %ఱ% రవిబాబు రూ. 30,000/-, ద్వితీయ బహుమతి శ్రీకాకుళం %వీుజ% తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) రూ. 20,000/- , తృతీయ బహుమతి నునావత్తు వీరభద్రారావు %జుఇ.ాతీఎం%, సురేష్ %ూ.×% జ్ఞాపకార్థం నునావత్తు ఉషారాణి రూ. 10,000/- అందజేశారు.ఈ సందర్భంగా తాడికొండ చిన్నా మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి అని అన్నారు. గ్రామంలో ఉన్న యువత ముందుకు వచ్చి క్రీడలు నిర్వహించడం సంతోషదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, క్రీడాకారులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకలకు ఆలయాలు ముస్తాబు




**గుడ్లవల్లేరు, ఆకాంక్ష:** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని శ్రీ ఆంజనేయస్వామి రామాలయాలలో హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించేందుకు ఆలయాలను వివిధ రంగుల తో విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరిస్తున్నారు. ఈనెల 22వ తేదీన హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు మండల పరిధిలోని అంగలూరు గ్రామంలోని ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయాన్ని శోబయమానంగా అలంకరిస్తున్నారు.

# తలసేమియా, సికిల్ సెల్ అనీమియా హిమోఫీలియా వ్యాధులపై అవగాహన కల్పించాలి

### తలసీమియా, సికిల్ సెల్, అనీమియాలకు ప్రభుత్వం ఉచితంగా స్క్రీనింగ్

- సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి.....
- వ్యాధిగ్రస్తులను ప్రాథమికంగా గుర్తించి చికిత్స అందజేత
- రాష్ట్రంలో 2,100 మంది తలసేమియా పేషెంట్లు



**విజయవాడ, ఆకాంక్ష :** తలసీమియా, సికిల్ సెల్ అనీమియా, హిమోఫీలియా వ్యాధులు జన్యుపరంగా వచ్చేవని, వీటిపై ఇంకా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. గుణదల హయత్ ప్లేస్ హోటల్ లో సోమవారం రక్త సంబంధిత వ్యాధుల నిర్ధారణ మరియు చికిత్సల్లో ఆధునిక పద్ధతులపై రెండు రోజుల శిక్షణ మరియు అవగాహనా కార్యక్రమాన్ని నేషనల్ హెల్త్ మిషన్, హిమోఫోలియా సొసైటీ లు సంయుక్తంగా ఏర్పాటు చేశారు. రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణలో ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే అగ్ర స్థానంలో నిలపాలన్నదే కూటమి ప్రభుత్వ ఆకాంక్ష అని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 1900 మంది హిమోఫీలియా బాధితులున్నారని, దాదాపు 2,100 మంది తలసీమియాతో ఇదే సంఖ్యలో సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్నారన్నారు. ఇది జన్యుపరంగా వారసత్వంగా వస్తున్న వ్యాధి అని, దీనికి మందులు వాడుతూనే ఉండాల్సిన అవసరం ఉందన్నారు.వ్యాధిని ముందుగా గుర్తించడం చాలా ముఖ్యమన్నారు. బాధితుల్ని గుర్తించి వారికి క్రమం తప్పకుండా ఉచితంగా రక్త మార్పిడిని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాష్ట్రంలోని 5 ఐసిహెచ్ఏస్ సెంటర్ల ద్వారా ముందస్తు వ్యాధి నిర్ధారణ పరీక్ష చేస్తున్నామన్నారు. వ్యాధి నిర్ణారణ అయిన వారికి ప్రభుత్వం ఉచితంగా చికిత్స, మందులు అందిస్తోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తలసీమియా, సికిల్ సెల్ అనీమియా, హిమోఫీలియా వ్యాధులు బారినపడిన వారికి నెలకు రూ. 10 వేల పెన్షన్ కూడా అందిస్తుందన్నారు.రాష్ట్రంలో 40 సంవత్సరాల లోపు ఉన్న గిరిజన ప్రాంతాల్లో ప్రజలు 19 లక్షల మందికి సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ చేయాల్సి ఉండగా 10 లక్షల 50 వేల మందికి ఇప్పటి వరకు స్క్రీనింగ్ చేశామన్నారు, ఆ ప్రక్రియ ఇంకా కొనసాగుతుందని త్వరలోనే దీనిని పూర్తి చేయల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో 19,000 మంది పైగా క్యారియర్స్ ఉన్నారన్నారు. 2,100 మందికి వ్యాధి నిర్ధారణ అయ్యిందన్నారు. జన్యుపరమైన సికిల్సెల్ ఎనీమియా స్క్రీనింగ్ తర్వాత గుర్తింపు కార్డులిస్తున్నామన్నారు. నోడల్ ఆఫీసర్లకు అవగాహన కల్పించేందుకు రెండు రోజుల పాటు శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. ఇది కొత్త ఆవిష్కరణలకు దారితీసే విధంగా ఉపయోగపడుతుందన్నారు. తలసీమియా, హిమోఫీలియా, సికిల్ సెల్ ఎనీమియా విభాగాల్లో మరింత అవగాహన కల్పించేందుకు రెండు రోజుల ఓరియెంటేషన్ వైద్యులకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. వైద్య సేవలు మరింత మందికి ఉచితంగా అందించడంతోపాటు లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకుంటు న్నామన్నారు. హిమోఫీలియా మరియు తలసీమియా వ్యాధిగ్రస్తులకు బ్లీడింగ్ అవుతుందో లేదో తెలియదని, నోడల్ ఆఫీసర్లు పేషెంట్ల పరిస్థితి, వారిని పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ బ్లీడింగ్ ఆపడానికి అవసరమైన మందులు పేషెంట్ కు ప్రభుత్వం తరపున ఉచితంగా అందించాల్సి ఉందన్నారు. హిమోఫిలియా సొసైటీ, రెడ్క్రాస్ సంస్థలు వీటిపై అవగాహన కల్పించేందుకు ఎంతగానో కృషి చేస్తున్నాయన్నారు. ఇతర స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకొచ్చి బ,ా గ స్వా వ ం ం ల వ్యా ల ని కోరుతున్నామన్నారు.తలసీమియా పేషెంట్స్ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి తమ సామాజిక బాధ్యతగా ఫండ్ రేజింగ్ కార్యక్రమాన్ని విజయవాడలో చేపట్టారన్నారు. ఇది వారసత్వంగా వచ్చే వ్యాధి అని దీనికి జీవితాంతం మందులు వాడాల్సి ఉందన్నారు. గిరిజన ప్రాంతాల్లో మేనరికాల వల్ల సికిల్ సెల్ ఎనీమియా వచ్చే అవకాశం ఉందని, దీనిపై వారిలో అవగాహన కల్పించాలన్నారు. సికిల్ సెల్ అనీమియా తో ప్రాణాలు పోగొట్టుకోకుండా కాపాడాటం కోసం వారిని గుర్తించి అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ సికిల్ సెల్ అనీమియాతో ప్రాణాలను కోల్పోకూడదన్నారు. జీన్ ఎడిటింగ్ అనే కొత్త సాంకేతికత అందుబాటులోకి వస్తుందన్నారు. మన ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎంతో నైపుణ్యం ఉన్న ప్రొఫెసర్లు ఉన్నారని ఎవరికీ తీసిపోని విధంగా తమ సేవలను పేద పేషెంట్ల కోసం వారు వినియోగించాలన్నారు. ముందుగా వ్యాధులపై అవగాహన కోసం ప్రచురించిన పోస్టర్స్ ను మంత్రి రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీశాక్స్ ఏపీడీ (ఇన్ చార్జ్) డాక్టర్. కామేశ్వర ప్రసాద్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్. ప్రసన్న, స్టేట్ ఇమ్మ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్. దేవి, హిమోఫీలియా సొసైటీ విజయవాడ చాప్టర్ కార్యదర్శి డాక్టర్ ఎస్వీఎస్వీ ప్రసాద్, సికిల్ సెల్ ఎనీమియా నోడల్ ఆఫీసర్లు, 5 ఐసిహెచ్ఏస్ సెంటర్ల నోడల్ ఆఫీసర్లు, డాక్టర్. రామచంద్రరాజు, డాక్టర్. వైడీ రామారావు, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వేలకోట్ల చెత్తపన్నులేసి, కోట్లటన్నుల చెత్తను పోగుపెట్టిన ఘనత జగన్ దే: మాజీమంత్రి ప్రత్తిపాటి

### దంపింగ్ యార్డ్ లోని 2లక్షల టన్నుల చెత్త తరలింపునకు రూ15 కోట్లు ఖర్చు చేస్తున్నాం...



**చిలకలూరిపేట ,ఆకాంక్ష :** ప్రజలపై వేలకోట్ల చెత్తపన్ను వేసి, కోట్లటన్నుల చెత్తను సద్వినియోగం చేయకుండా రాష్ట్రమంతా పోగుపెట్టిన అసమర్థ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి నిలిచారని, చిలకలూ రిపేట డంపింగ్ యార్డ్ పరిధిలోనే 2లక్షల టన్నుల చెత్తను గత ప్రభుత్వం పోగు పెట్టిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం పట్టణ సమీపంలోని మానుకొండవారి పాలెం వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన ప్రత్తిపాటి. నూతనంగా ఏర్పాటుచేసిన సీల్డ్ వేస్ట్ మేనేజ్ మెంట్ యూనిట్ ను ప్రారంభించారు. గతంలో నిల్వఉంచిన చెత్తతో పాటు, ఎప్పటికప్పుడు సేకరిస్తున్న చెత్తను అక్టోబర్ లోపు పూర్తిగా తొలగించి డంపింగ్ యార్డ్ ను శుభ్రపరిచి, సుందరీకరించే ప్రక్రియకు శ్రీకారం చుట్టామని ప్రత్తిపాటి చెప్పారు. డంపింగ్ యార్డ్ ను బాగుచేసి, మంచి మొక్కలు నాటి చుట్టు పక్కల ఉండే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. 2 లక్షల టన్నుల చెత్తను వేరేచోటికి తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్న ప్రత్తిపాటి టన్నుకు రూ.750 చొప్పున రూ.13 నుంచి రూ.15కోట్లు ఖర్చుచేస్తున్నామన్నారు నిల్వఉంచిన చెత్తను పూర్తిగా తొలగించాక, మరలా వచ్చేచెత్తను కూడా ఎప్పటికప్పుడు చెత్తసేకరణ కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు.. స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి కార్యాచరణలో భాగంగానే చెత్త తరలింపున చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే రోజువారీ చెత్తను ఎప్పటికప్పుడు జిందాల్ పరిశ్రమకు తరలిస్తున్నామని, చెత్తరహిత స్వచ్ఛ చిలకలూరిపేట పట్టణమే ప్రభుత్వ ధ్యేయమని ప్రత్తిపాటి చెప్పారు. భవిష్యత్ లో ఎక్కడా పట్టణంలో గానీ, డంపింగ్ యార్డ్ లో గానీ చెత్తనిల్వలు లేకుండా చూడటమే ప్రభుత్వ ధ్యేయమని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల డంపింగ్ యార్డుల్లోని వ్యర్థాలను తొలగించి, వాటిని మంచి పార్కులుగా తీర్చిదిద్దేలా ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. ప్రజల కోసం ఏమీ చేయకుండా చెత్తపన్నులు వేసి దోచుకున్నగత ప్రభుత్వానికి, ప్రజారోగ్యం దృష్ట్యా వారి సంతోషంకోసం జనావాసాల సమీపంలో చెత్తలేకుండా చేస్తున్న కూటమిప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని ప్రత్తిపాటి సూచించారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాకారంతో పాటు ప్రజల ఆరోగ్యమే కూటమిప్రభుత్వానికి ముఖ్యమని ఆయన తెలిపారు. స్వచ్ఛ చిలకలూరిపేటలో భాగంగా వందరోజుల్లోనే స్థానిక డంపింగ్ యార్డ్ ను సుందరీకరించి మంచి ఉద్యానవనంగా తీర్చిదిద్దుతామని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. డంపింగ్ యార్డ్ లోని సిబ్బంది, మున్సిపల్ అధికారులతో మాట్లాడిన ప్రత్తిపాటి, చెత్తసేకరణలో ఎదురవుతున్న సమస్యలు.. వాటి పరిష్కారంపై వారితో చర్చించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డి.ఈ రహీం, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, గంగా శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్ లు, టీడీపీ నాయకులు పఠాన్ సమాధ్ ఖాన్, మద్దు మాలరవి, కందుల రమణ, ముల్లా కరిముల్లా, పార్టీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ స్కూళ్ల విద్యార్థులకు తల్లికి వందనం పై ప్రభుత్వం పునరాలోచన చేయాలి



**చల్లపల్లి, ఆకాంక్ష :** కార్పొరేట్ పాఠశాల్లో చదివే విద్యార్థులకు కూడా తల్లికి వందనం పేరుతో పదిహేను వేల రూపాయలు ఇవ్వడం పై ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ ప్రభుత్వాన్ని కోరారు.చల్లపల్లి కోమల థియేటర్ దగ్గర నివసించే విద్యార్థులను సురేష్ బాబు కలసి వారి యోగక్షేమాలు అడిగి వారితో కాసేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా తల్లికి వందనం జూన్ 12 నుండి అమలు చేయాలనే నిర్ణయాన్ని అసోసియేషన్ పక్షాన స్వాగతిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో చాలామంది ధనిక కుటుంబాలకు చెందిన ఆదాయ వివరాలు ప్రభుత్వం వద్ద లేనందున అనేక కార్పొరేట్ స్కూళ్లలో చదివే విద్యార్థులు సైతం తల్లికి వందనం పథకం పరిధిలోకి వస్తున్నారని తెలిపారు.లక్షల రూపాయలు ఖర్చుపెట్టే స్తోమత కలిగి కార్పొరేట్ స్కూళ్లలో చదివే విద్యార్థులకు తల్లికి వందనం వర్తింపచేస్తే ప్రభుత్వ ధనం వృధా అయినట్లే నని,స్కూళ్ళు తెరిచే నాటికి ప్రభుత్వం ప్రైవేటు స్కూళ్ల విద్యార్థులకు కూడా పదిహేను వేల రూపాయలు చొప్పున చెల్లిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గి భవిష్యత్ లో ప్రభుత్వ పాఠశాలల ఉనికి ప్రశ్నార్థకం అయ్యే అవకాశం ఉందని అభిప్రాయ పడ్డారు.తల్లికి వందనం లాంటి కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాత్రమే పరిమితం చేస్తే పేద వర్గాల తల్లులను ప్రోత్సహించటంతో పాటు,ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అయ్యే అవకాశం ఉందన్నారు.తద్వారా ప్రభుత్వం పై ఆర్థిక భారం కూడా తగ్గే అవకాశం ఉందన్నారు.విద్యార్థులకు చూచిరాత,డ్రాయింగ్ పుస్తకాలు అందచేశారు.

# సంస్థాగత నిర్మాణమే టీడీపీ అసలైన బలం:మంత్రి కొల్లు రవీంద్ర

**కుటుంబ సాధికార సమితుల నిర్మాణంతో పార్టీని బలోపేతం చేద్దాం • గడపగడపకూ వెళ్లి కె.ఎస్.ఎస్‌ల ప్రచారం అభినందనీయం**

- కష్టబడిన ప్రతి ఒక్కరికీ వెతుక్కుని వచ్చి పదవులిచ్చేలా ఏర్పాట్లు
- పెడన మినీ మహానాడు వేడుకలో మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం, ఆకాంక్ష:** కోటి సభ్యత్వాలతో ప్రపంచంలో ఎక్కడా లేని రికార్డులు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. పెడన టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మినీ మహానాడు వేడుకలో స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావుతో కలిసి పాల్గొన్నారు.గతంలో నిర్వహించిన అన్ని మహానాడు వేడుకల కంటే ఇది అత్యంత భిన్నమైనది, ప్రతిష్టాత్మకమైనదన్నారు. అన్న నందమూరి తారకరామారావు చేపట్టిన సంస్థాగత నిర్మాణం కారణంగా 42 సంవత్సరాల పాటు పార్టీ చెక్కు చెదరకుండా నిలబడింది. కోటి సభ్యత్వాలతో ప్రపంచంలో ఏకైక పార్టీగా రికార్డులు క్రియేట్ చేసింది. అదే స్ఫూర్తితో నేడు మరోసారి సంస్థాగత నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం ఆసన్నమైంది. ఇప్పటికే కుటుంబ సాధికార సమితుల ప్రాధాన్యం మొన్నటి ఎన్నికల్లో స్పష్టంగా చూశాం. వాస్తవానికి మొన్నటి ఎన్నికల్లో కుటుంబ సాధికార సమితుల ప్రాధాన్యం అందరికీ స్పష్టంగా అర్థమైంది. 2019 ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ క్షేత్రస్థాయిలో కుటుంబ సాధికార సమితులు చేసిన పోరాటం మరచిపోలేనిది. ఎన్నికల ప్రచారం నుండి కార్యకర్తల్ని పార్టీ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వరకు అన్ని విభాగాల్లో వారి సేవలు ఎన్నికలను అత్యంత సులువుగా మార్చాయి. ఇప్పుడు కూడా అదే పద్ధతిని పాటించి, సకాలంలో కుటుంబ సాధికార సమితుల నియామకం పూర్తి చేసుకుంటే.. రాబోయే నాలుగైదు దశాబ్దాలు తెలుగుదేశం పార్టీని అచంచలమైన శక్తిగా మార్చుకునే అవకాశం ఉంటుంది. ఇప్పుడు అధికారంలో ఉన్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం సాధించుకునే దిశగా కుటుంబ సాధికార సమితుల నియామకం చేపట్టాలి. కార్యకర్తలకు అన్ని రకాలుగా అండగా నిలిచేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. పని చేసిన కార్యకర్తలకు పిలిచి మరీ పదవులు ఇచ్చే సంస్కృతి టీడీపీలో మాత్రమే ఉంది. గతంలో ఎంతగా పని చేసినా పదవుల కోసం ఎవరెవరి చుట్టూనో తిరగాల్సిన పరిస్థితి. ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదు. అదే సమయంలో పదవులు దక్కిన వారు ఇంట్లో కూర్చుంటామంటే కూడా కుదరదు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో వివరించాలి. సమస్యలన్నింటినీ పరిష్కరించి ముందుకు అడుగులు యాలి. జగన్ రెడ్డి లిక్కర్ స్కాం మొత్తం బట్టబయలు కావడంతో ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో ప్రభుత్వంపై నిందలేస్తున్నారు. ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని అరాచకాలకు పాల్పడినా.. వారి కుంభకోణం మొత్తాన్ని ప్రజాక్షేత్రంలో నిలిపి తీరుతామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# కడపలో జరగబోయే తెలుగుదేశం పార్టీ మహానాడు అన్ని మహానాడులకన్నా భిన్నమైనదిగా నిలుస్తుంది

**పెడన, ఆకాంక్ష :** కడపలో జరగబోయే తెలుగుదేశం పార్టీ మహానాడు అన్ని మహానాడులకన్నా భిన్నమైనదిగా నిలుస్తుందని రాష్ట్ర అబ్కారి శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. పెడన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెడన మండల తెలుగుదేశం పార్టీ మండలనాయకుడు శలపాటి వీర ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన మినీ మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర , ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు , మాజీ ఎమ్మెల్యే కాగిత వెంకటరావు చిత్రపటాలకి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సభను ఉద్దేశించి మంత్రి కొల్లు మాట్లాడుతూ మే నెల 27, 28, 29 తేదీల్లో కడపలో జరగబోయే తెలుగుదేశం పార్టీ మహానాడు అన్ని మహానాడులకన్నా భిన్నమైనదిగా నిలుస్తుందని రాష్ట్ర అబ్కారి శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.



పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు టీడీపీని స్థాపించినప్పటి నుంచి 43 సంవత్సరాలు గడుస్తున్నా, కోటి మందికి పైగా సభ్యత్వంతో చెక్కుచెదరని బలమైన రాజకీయ శక్తిగా టీడీపీ కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఈ మహానాడు పార్టీ బలోపేతానికి దిశానిర్దేశం చేస్తుందే కాకుండా, నూతన రాజకీయ లక్ష్యాలకు బీజం వేస్తుంది. గ్రామ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త కూడా ఈ మహానాడులో పాల్గొని తమ ప్రతిష్ఠనీయ పాత్రను చాటాలని" పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్తేజం నింపే ఉద్దేశంతో జరిగే ఈ మహానాడు, రాష్ట్ర రాజకీయం పై గణనీయమైన ప్రభావం చూపుతుందని నమ్మకం వ్యక్తం చేశారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి కార్యకర్తలు, నేతలు పెద్దఎత్తున హాజరవ్వాలని సూచించారు. "ఉచిత బస్సు పథకం ఆగస్టు 15న ప్రారంభం : ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ.. పెడనలో ఏర్పాటు చేసిన మినీ మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణరావు మాట్లాడుతూ, ఎన్నికల ముందు ప్రజలకు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తామని తెలిపారు. ప్రజల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని అన్ని వర్గాల ప్రజలకు లాభపడే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. మహిళల సంక్షేమం దృష్ట్యా ప్రారంభించనున్న ఉచిత బస్సు ప్రయాణం పథకం గురించి పేర్కొంటూ, "ఈ ఆగస్టు 15న ఈ పథకాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు. ఆర్టీసీ చైర్మన్‌గా ఉన్న సమయంలో ఈ పథకాన్ని ప్రారంభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అని అన్నారు.ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు అందుబాటులోకి తేవడమే లక్ష్యమని కొనకల్ల నారాయణరావు స్పష్టం చేశారు.



### ఎమ్మెల్యే కాగిత మాట్లాడుతూ.....

బీసీల అభ్యున్నతికి దోహదపడిన నాయకుడు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని, ఆయన వేసిన బాటలోనే తాము నడుస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్నికల అనంతరం జరుపుకుంటున్న మొట్టమొదటి మహాసభను విజయవంతంగా నిర్వహించేందుకు సన్నాహక సభ నిర్వహించామని తెలిపారు.గత వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలు ఎన్నో అవస్థలు అనుభవించారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టడం ద్వారా ప్రజలు మార్పు కోరుకున్నారని చెప్పారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని ఆయన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సభకు పెడన నియోజకవర్గంలోని కృత్తివెన్ను, బంటుమిల్లి, పెడన, గూడూరు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కష్టపడిని ప్రతి ఒక్కరికీ పదవులు వస్తాయి:మంత్రి కొల్లు రవీంద్ర

**ఝవిజయవాడ, ఆకాంక్ష :** ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మన్నూరు సుగుణమ్మ ప్రమాణ స్వీకార వేడుకలు విజయవాడ లోని ఐలాపురం హెూటల్ లో ఏర్పాటు చేశారు.ఈ వేడుకల్లో రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాము పడిన కష్టానికి ప్రతిఫలం దక్కుతుందనడానికి గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేటీ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సుగుణమ్మ ఉదాహరణ అని అన్నారు.సుగుణమ్మ కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని సభా వేదికగా పంచుకుంటున్నానన్నారు. కూటమి పొత్తులో భాగంగా సీటు కోల్పోయినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించిన అభ్యర్థిని గెలిపించడంలో సుగుణమ్మ అత్యంత కీలకంగా వ్యవహరించారన్నారు. గతంలో శాసనసభ్యులుగా తిరుపతి ప్రజలకు సేవలు అందించారన్నారు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా సేవలు అందించే అవకాశం వచ్చిందన్నారు.రాష్ట్రాన్ని పచ్చదనంగా మార్చేందుకు సుగుణమ్మ చర్యలు తీసుకోవాలన్నారు.ఆమె పర్యవేక్షణలో పరిశుభ్రత, పచ్చదనంతో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం సన్మాన వేడుకలో మన్నూరు సుగుణమ్మ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక పదవి ఇచ్చి నాకు గురుతర బాధ్యతను అప్పగించారన్నారు. నాకిచ్చిన పదవి కి సంపూర్ణ న్యాయం చేసేందుకు నూటికి నూరు శాతం చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. ఆధ్యాత్మిక నగరం తిరుపతి ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతానన్నారు. రాజధాని అమరావతి ని పచ్చదనం తో నింపేందుకు తన వంతు కష్టపడి పనిచేస్తానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు, ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని కాపాడుకుని పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పచ్చదనాన్ని కాపాడుకుంటేనే మన పిల్లల భవిష్యత్తు బాగుంటుందన్నారు. నన్ను ప్రత్యేకంగా గుర్తించి ఈ పదవి ఇచ్చి మన అందరికీ సీఎం చంద్రబాబు నాయుడు గౌరవాన్ని కల్గించారన్నారు. సుందర, వికసిత్ ఆంధ్రప్రదేశ్ గా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానన్నారు. నాకిచ్చిన ఈ బాధ్యతను నూటికి నూరు శాతం నెరవేర్చుతానన్నారు. నాకు ఇచ్చిన పదవికి తప్పని సరిగా న్యాయం చేస్తానని తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన మన్నూరు సుగుణమ్మ ను ఘనంగా సన్మానించిన వారిలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, అభిమానులు లతోపాటు శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, పులివర్తి నాని , శ్రావణి, ఎమ్మెల్సీ గ్రీష్మ, ఐలాపురం వెంకయ్య తదితరులు ఉన్నారు.



# ఆర్డిటి సేవలు మరువలేనివి....



**తనకల్లు, ఆకాంక్ష:** ఉమ్మడి అనంతపురంలో జిల్లాలో ఆర్డిటి చేస్తున్న సేవలు మరువలేనివని అలాంటి ఆర్డిటి సమస్యను కాపాడుకోవాలని సోమవారం మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శోభ సువర్ణ మ్మ కు మండ్లిపల్లి గ్రామస్తులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ విద్య, వైద్య, క్రీడా రంగాలలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంది జిల్లాలో పేదరిక నిర్మూలన చేస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. ప్రత్యేకించి జిల్లా వ్యాప్తంగా ఎందరో నిరుపేదలకు ఉచితంగా ఇళ్లు కట్టించి ఇవ్వడంతోపాటు, తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలకు విద్యను అందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఎఫ్‌సిఆర్ఏ ను పునరుద్ధరించి ఆర్డిటిని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, వేణుగోపాల్, రమేష్, వెంకటరమణ, పద్మజ, బాబయ్య, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత శోభాయమానంగా హనుమాన్ శోభాయాత్ర.....




**బంటుమిల్లి, ఆకాంక్ష:** హిందూ శోభాయాత్ర సంఘ్ బంటుమిల్లి వారి ఆధ్వర్యంలో సోమవారం హనుమాన్ శోభయాత్ర సాయంత్రం నాలుగు గంటలకు పాశ్చాపురం సువర్చల ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నుండి బయలుదేరి మల్లంపూడి వరకు జరిగినది. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగాపెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొని ఈ హనుమాన్ శోభాయాత్రను జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ మనందరిలో భక్తి భావం పెంపొందించే విధంగా జరిగే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో తాను కూడా పాలుపంచుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా హిందూ ధర్మాన్ని పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమం తలపెట్టిన హిందూ శోభాయాత్ర సంఘ్ సభ్యులకు తమ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివశక్తి ఆధ్యాత్మిక సంస్థ ఆంధ్రప్రదేశ్ సమన్వయకర్త బడుగు భోగేశ్వర ప్రసాద్ ముఖ్య వార్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సుమారు, 250 బైక్స్ 500 మంది హిందూ బంధువులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్ధం.



**తనకల్లు, మే 19, ఆకాంక్ష:** తనకల్లు మండలం పరిధిలోని ఎర్ర చెరువుపల్లి . గ్రామంలో ఎస్సీ కాలనీకిచెందిన బురుజు అంజన్నప్ప ఇల్లు కరెంట్ షర్ట్ షార్కెట్ తో సోమవారం సుమారు మూడున్నరగంటల మధ్యలో కరెంట్ షర్ట్ సర్కుట్ తో ఇంటిలోని ఒక్కసారిగా టీవీ పేలడముతోవంట సామాగ్రి బియ్యం నాలుగు మూటలు, టీవీ దేవుని ఫోటోలు బట్టలు, అగ్నికి ఆహుతి అయి పోయాయి మంటలు చెలరేగినప్పుడు అంజనప్ప భార్య ఇంటిలోనే ఉండగా ఒకతూరిగా మంటలు చెలరేగాయి అది చూసి ఆమె కేకలు వేయడంతో ఇరుగుపొరుగువారు వచ్చి మంటలను అదుపు చేశారు.డబ్బులు సుమారు 30 వేల రూపాయలు అగ్నికి ఆహుతి అయిపోయినాయాని అంజనప్ప భార్య సరస్వతి తెలిపారుపూర్తిగా అన్ని విధాల నష్టపోయిన తనను , తన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు అంజినప్ప భార్య సరస్వతి కోరారు.

# ఆలయాల పునర్నిర్మాణానికి దాతల విరాళాలు



**గుడ్లవల్లేరు, ఆకాంక్ష:** శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి శ్రీ గంగానమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులు మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, శ్రీ గంగానమ్మ తల్లి ఆలయ జీర్ణోదరణ నిర్మాణ పనులు నిర్వహిస్తున్నారు. ఆలయాల జిర్నోధారణ నిమిత్తం గ్రామ పెద్దలకు కీర్తిశేషులు అట్లూరి సత్యనారాయణ భాస్కర రావు వీరమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు అట్లూరి వీర ప్రభు చలపతి మరియు అట్లూరి శ్రీరామ కృష్ణ దుర్గ వరప్రసాద్ కుమార్తెలు కొండపల్లి వీర కుమారి మరియు చాపరాల కస్తూరిరూ.1,08,000 విరాళాలు గుడివాడ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వల్లభనేని వెంకట్రావుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో మురారి నరేష్ ,సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## గోపు సత్యనారాయణ ఆధ్వర్యం లో రైతులకు గ్రామ సదస్సు నిర్వహణ



**మచిలీపట్నం,ఆకాంక్ష:** సోమవారం మచిలీపట్నం మండలంలో కానూరు సచివాలయం నందు కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు( మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ ఆధ్వర్యం లో అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి రైతు లందరికీ గ్రామ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు గోపు సత్యనారాయణ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి పొలం కలిగి ఉన్న ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా సదరు పథకానికి అగ్రికల్చర్ అసిస్టెంట్ దగ్గర నమోదు చేసుకుని %వఎఎష% చేయించుకోవాలి అని అన్నారు. సదరు ప్రోగ్రాం కి బొలిశెట్టి నాని , మోకా వెంకన్న , జొన్నల నాగమల్లేశ్వర రావు , గణపబత్తుల కనకయ్య, ఆముదాలపల్లి వెంకటేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వరరావు , %జతీశ్% గోవిందరాజులు మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

## అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టండి:డిఆర్వో ఎం లక్ష్మీ నరసింహం.

**స్పష్టమైన సమాచారంతో అర్జీలకు పరిష్కారం చూపండి.....**



**విజయవాడ, ఆకాంక్ష:** అర్జీదారుడు సంతృప్తి చేందేలా స్పష్టమైన సమాచారంతో ఆర్జీలను పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం అన్నారు.పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన ఆర్జీలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు కింది స్థాయి సిబ్బంది నుండి స్పష్టమైన సమాచారం తీసుకుని అర్జీలు పునరావృతం కాకుండా సమస్యలను పరిష్కరించి అర్జిదారులను సంతృప్తి పరచడమే లక్ష్యంగా అధికారులు కృషి చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమం పై ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారన్నారు. సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారం లభిస్తుందనే ఆశతో ప్రజలు ఎండ వేడిమిని సైతం లెక్కచేయక సుదీర ప్రాంతాల నుండి తరలి వచ్చి సమస్యలపై ఆర్జీలను సమర్పిస్తున్నారన్నారు. వారి ఆశలను నేరవేర్చి సమస్యలకు పరిష్కారం చూపడంలో జవాబుదారితనంతో అర్జీలను పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం అన్నారు.రెవెన్యూ శాఖకు సంబంధించి 23, ఎంఏయుడి 8, పంచాయతీరాజ్ 5, సర్వే 5, పౌరసరఫరాలు 4, పోలీస్ శాఖకు 3, డిఆర్డిఏ 2, వైద్య 2, కోఆపరేటివ్ 2, హౌసింగ్, ఏపిసిపిడిసిఎల్, డ్వామా, విద్య, దేవాదాయ శాఖ, అటవీ, జలవనరులు, సమగ్ర శిక్ష, ఎస్సీ కార్పోరేషన్కు సంబంధించిన ఒక్కొక్క అర్జీతో కలిపి మొత్తం 63 అర్జీలను స్వీకరించడం జరిగిందని ఇందులో 25 అర్జీలను స్వయంగాను 38 అర్జీలను అన్‌లైన్ ద్వారా స్వకరించిన్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం తెలిపారు.

## మచిలీపట్నం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ దాడులు



**మచిలీపట్నం, ఆకాంక్ష:** ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ విజయవాడ, వై.శ్రీనివాస చౌదరి ఆదేశాల మేరకు %ూ%.వెంకటేశ్వరమ్మ ఇన్స్పెక్టర్ వారి ఆధ్వర్యంలో సిబ్బంది మచిలీపట్నం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో,గూడూరు మండలం, కొత్త పాళెం గ్రామంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. కట్టా. శివ గంగా అనే మహిళ కి చెందిన సుమారు 4.5 లీ. నాటు సారా ను స్వాధీన పరుచకొని కేసు నమోదు చేసి, స్టేషన్ కి అప్పగించడమైనది.ఈ దాడుల్లో సబ్ ఇన్స్పెక్టర్ %వీ%.రామ శేషయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు

## కోతుల బెడద నుంచి రక్షణ కల్పించండి.



**కోడూరు,ఆకాంక్ష :** అవనిగడ్డ నియోజకవర్గం కోడూరు మండలం కోడూరు కోతుల బెడద నుంచి రక్షణ కల్పించాలని కోడూరు అంబటి బ్రాహ్మణయ్య కాలనీవాసులు సోమవారం కోడూరు గ్రామపంచాయతీ కార్యదర్శి బండే శేషగిరిరావుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గత మూడు నెలలుగా తమ కాలనీ నందు కోతుల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఇంటి వద్ద గృహ ఉపకరణ వస్తువులను ధ్వంసం చేస్తున్నాయని, వాటిని మందలించిన ఎడల మనుషులపై ఎదురు దాడి చేసి గాయపరుస్తున్నాయని వాపోతున్నారు. కోతులు ఎదురు దాడి చేసి గాయపరచడంతో వృద్ధులు,పిల్లల సైతం ఇంటి నుంచి బయటకు వచ్చేందుకు భయపడుతున్నారని తెలిపారు.కావున వెంటనే గ్రామపంచాయతీ అధికారులు స్పందించి కోతుల బెడద నుంచి అంబటి బ్రాహ్మణయ్య కాలనీవాసులకు రక్షణ కల్పించాలని కోడూరు మండల పంచాయతీ సెక్రెటరీ వెండే శేషగిరిరావు ను కోరారు.





## జనసేన బలోపేతానికి విన్నకోట కృషి అభినందనీయం

**బాపట్లలో జనసేన జెండా దిమ్మెల ఆవిష్కరణ ■ ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె**

**బాపట్ల, ఆకాంక్ష :** బాపట్లలో జనసేన పార్టీ బలోపేతానికి విన్నకోట సురేష్ చేస్తున్న కృషి అభినందనీయమని గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు చెప్పారు. ఆదివారం బాపట్ల పట్టణంలో విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జనసేన పార్టీ జెండా దిమ్మెల ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జండా దిమ్మల ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన ఊరు బాపట్ల అని అటువంటి బాపట్లలో జనసేన పార్టీ మరింత బలం పుంజుకోవాలని ఆకాంక్షించారు. బాపట్లలో జనసేనకు విశేషమైన ఆదరణ లభిస్తుందని రానున్న రోజుల్లో పూర్తిస్థాయిలో జనసేన పార్టీ బాపట్లలో పట్టు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా కూటమిలో భాగంగా రాష్ట్రంలో నాణ్యమైన పాలన అందిస్తూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రజల మన్ననలు పొందుతున్నారని రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా బాపట్ల జనసేన నాయకుడు, అఖండ ఫౌండేషన్ అధ్యక్షుడు విన్నకోట సురేష్ బాపట్ల నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం చేయడమే లక్ష్యంగా తాను ముందుకు సాగుతున్నానని తనకు బాపట్ల జనసేన శ్రేణుల నుండి ఎంతగానో ప్రోత్సాహం లభిస్తుందన్నారు. రానున్న రోజుల్లో బాపట్ల నియోజకవర్గ వ్యాప్తంగా జనసేన పార్టీ కార్యక్రమాలు నిర్వహించి పార్టీని మరింత ప్రజలలోకి తీసుకెళ్లే విధంగా కృషి చేస్తానన్నారు. ఆదివారం బాపట్లలో 8 వార్డులలో జనసేన పార్టీ జెండా దిమ్మెలు ఆవిష్కరించడం జరిగిందన్నారు. దిమ్మెల ఆవిష్కరణ కార్యక్రమానికి జనసైనికులు అందించిన ప్రోత్సాహం మరువలేనిదని జనసేన పార్టీ బలోపేతంతో పాటు జన సైనికులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాలన పట్ల ప్రజలు ఆకర్షితులవుతున్నారని రాష్ట్రంలో పాలన సవ్యంగా జరిగేలా కృషి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి కి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జనసేన పార్టీ బలోపేతానికి జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు సూచనలు పాటిస్తూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, విష్ణు మొలకల చంద్రమోహన్, మాడసాని బాలాజీ, కారుమూరి ఆంజనేష్, మాసా కళ్యాణ చక్రవర్తి, మహేష్, ఏసోబు, సాయిబాబు, ధర్మారావు, వినోదు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న ఏపీ.

**ఏలూరు జిల్లా లింగపాలెం మినీ మహానాడులో ఇప్పటి వరకు చేసిన అభివృద్ధిని వివరించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**

- త్వరలో చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులు ప్రారంభం.
- కొవ్వూరు– భద్రాచలం రైల్వే లైను మంజూరు ద్వారా ప్రజల చిరకాల నెరవేరబోతుంది.
- ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని కోటమి ప్రభుత్వం నెరవేర్చుతోంది.
- రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం.
- రూ.450 కోట్లతో నాలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం.



**చింతలపూడి, ఆకాంక్ష :** సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న పరిపాలన దక్షుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. చింతలపూడి నియోజకవర్గం లింగపాలెంలో ఆదివారం రాత్రి జరిగిన మినీ మహానాడుకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యేలు సొంగా రోషన్ కుమార్, చింతమనేని ప్రభాకర్, టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, నియోజకవర్గం పరిధిలోని నాయకులతో కలిసి ఆంధ్రుల ఆరాధ్య దైవం, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ చింతలపూడి, దెందులూరు నియోజకవర్గాల అభివృద్ధికి ఎమ్మెల్యేలు సొంగా రోషన్ కుమార్, చింతమనేని ప్రభాకర్ ఎనలేని కృషి చేస్తున్నారని, వారికి తన వంతు సహకారం అందిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో చేపట్టిన ఎమ్మెస్ఎంఈని చింతలపూడి నియోజకవర్గానికి మంజూరు చేయగా, 70 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న ఎంఎస్ఎంఈకి ఇటీవల శంకుస్థాపన చేసామని, త్వరలోనే పనులు ప్రారంభమవుతున్నట్లు ఎంపీ ప్రకటించారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వల్ల నిలిచిపోయిన చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రారంభించి, పూర్తి చేయడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఎంపీ పేర్కొన్నారు. పర్యావరణ అనుమతులకు సంబంధించిన చిక్కుముడి ఉందని, అది పరిష్కారం కాగానే చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించడం జరుగుతుందని ఎంపీ తెలిపారు. అలాగే ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమైన కొవ్వూరు–భద్రాచలం రైల్వే లైన్ కు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో త్వరలోనే ఈ పనులు కూడా ప్రారంభమవుతాయని ఎంపీ స్పష్టం చేశారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలతో పాటు తాను కూడా ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు ఎంపీ తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పుణ్యమా అని తనలాంటి యువతకు కూడా చట్టసభలో అడుగపెట్టే అవకాశం కలిగిందని, పదవిని హోదాగా కాకుండా బాధ్యతగా భావించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నట్లు ఎంపీ వెల్లడించారు. ఎంపీగా బాధ్యతలు చేపట్టిన మరుక్షణం పామాయిల్ రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గిట్టుబాటు ధర కల్పించామని, అలాగే పొగాకు రైతులకు పరిమితి నిబంధనలు సదలించడం ద్వారా రూ.106 కోట్లకు పైగా లబ్ధి చేకూర్చామని ఎంపీ వివరించారు. కోకో రైతులు సమస్యలు కూడా ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లామని, ఆయన ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి గిట్టుబాటు ధర కల్పించే దిశగా కృషి చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన మరుక్షణం రాష్ట్రంలోని రహదారుల రూపురేఖలు మారి నూతన శోభను సంతరించుకున్నాయని, అదేవిధంగా ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో చాలా వరకు రహదారులను అభివృద్ధి చేశామని, ఇంకా అక్కడక్కడ మిగిలిన రహదారుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు రాబడుతున్నట్లు ఎంపీ హామీ ఇచ్చారు. చింతలపూడి పట్టణంలో సెంట్రల్ లైటింగ్ సమస్య కొలిక్కి వచ్చిందని, త్వరలోనే పరిష్కారమవుతుందని ఎంపీ తెలిపారు. ఇప్పటికే చింతలపూడి నియోజకవర్గం పరిధిలో ఎంఎస్ఎంఈ ఏర్పాటు చేస్తుండగా, మరో నాలుగు నియోజకవర్గాలకు త్వరలోనే పరిశ్రమలు రానున్నట్లు ఎంపీ ప్రకటించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు మొదటి విడతగా ఏలూరు జిల్లాలోని 50 ఉన్నత పాఠశాలలకు రూ.2 కోట్ల విలువైన ల్యాబ్ పరికరాలు ఇటీవల పంపిణీ చేశామని, ఇది కూడా తమ కూటమి ప్రభుత్వం ఘనతగా ఎంపీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రైల్వే ఓవర్ బ్రిడ్జిలు అవసరమైన ప్రాంతాల్లో నిర్మించాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించగా, మొదటి విడతగా ఉంగుటూరు నియోజకవర్గంలో రూ.450 కోట్ల అంచనా వ్యయంతో నాలుగు ఆర్ఓబిలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, త్వరలో మరికొన్ని ఆరోబీల నిర్మాణానికి అవసరమైన రూ.700 కోట్ల నిధులు రాబడుతున్నట్లు ఎంపీ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు ఎమ్మెల్యేలతో కలిసి తాను చేసిన కృషి వల్ల కొల్లేరు ప్రాంత ప్రజల దీర్ఘకాలిక సమస్యకు కాస్త వెసులుబాటు లభించిందని, త్వరలోనే తమ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతుందని ఎంపీ భరోసా కల్పించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం చేశారని ఎవరైనా అడిగితే ఎప్పటి వరకు జరిగిన అభివృద్ధి పనులను సగర్వంగా ప్రజలకు వివరించాలని ఎంపీ శ్రేణులకు సూచించారు. నిరుద్యోగ యువతకు మరిన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం గతంలో జాబ్ మేళా నిర్వహించి, 500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని, కనీసం 6 వేలకు పైగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం జూన్ 6న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎంపీ ప్రకటించారు. ప్రజల ఆశీస్సులతో గెలిచిన తాము వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరించారు.





# ఉపరితల ఆవర్తన ప్రభావం తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షాలు




**హైదరాబాద్,మే19(ఆకాంక్ష):** మరో నాలుగు రోజులపాటు తెలంగాణలో వర్షాలు కురియనున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పాడిన ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మరో నాలుగు రోజులపాటు– తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. సోమ, మంగళవారాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు తెలిపింది. నేడు కామారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణ్‌పేట్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ, గద్వాల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు– పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వర్షాల కారణంగా ఎండ తీవ్రత తగ్గనుంది. పగటిపూట ఉష్ణోగ్రతలు ఐదు డిగ్రీల మేర తగ్గే అవకాశముంది. బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో నైరుతి రుతుపవనాలు మరింత వేగంగా విస్తరిస్తున్నాయి. ప్రస్తుతం అండమాన్ నికోబార్ దీవుల్లో రుతుపవనాలు పూర్తిగా విస్తరించి ఉన్నాయి. తొలుత ఈ నెల 27న కేరళ తీరాన్ని తాకుతాయని ఐఎండీ అంచనా వేసింది. అయితే, కాస్త ముందుగా 24నే కేరళ తీరంలోకి ప్రవేశించి, జూన్ మొదటి వారంలోనే తెలంగాణలోకి ప్రవేశించే అవకాశాలు కనిపిస్తున్నాయి.రెండు మూడు రోజుల్లో దక్షిణ అరేబియా, మాల్దీవులు, కొమోరిన్ సహా బంగాళాఖాతం లోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించనున్నాయి. మరోవైపు మధ్య మహారాష్ట్ర సహా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ వరకు 0.9 కి.మీ ఎత్తులో ఓ ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. ఆగ్నేయ బంగాళాఖాతం నుంచి కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా కర్ణాటక వరకు మరో ద్రోణి కొనసాగుతోంది. వీటి ప్రభావంతో రానున్న 24 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది మరోవైపు అంచనా వేసిన సమయానికంటే ముందుగానే రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశమున్నట్లు భారత వాతావరణశాఖ వెల్లడించింది.

# పెరుగుతున్న దేశ ద్రోహుల జాబితా

- తాజాగా హర్యానా నుహ్‌లో మరొకరి అరెస్ట్
- అరెస్టయిన వారంతా ఐఎస్ఐకు సహకరిస్తున్న వారే

**న్యూఢిల్లీ, మే19 (ఆకాంక్ష):** పాకిస్థాన్ కోసం గూఢచర్యం చేస్తున్న పలువురు భారతీయుల్ని అధికారులు గుర్తించి ఎక్కడికక్కడ అరెస్ట్ చేస్తున్నారు. ఇప్పటికే హర్యానా, పంజాబ్, యూపీలో దాదాపు ఎనిమిది మంది గుఢచారులను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అరెస్టయిన వారిలో విద్యార్థి, యూట్యూబర్, వ్యాపారవేత్త, గార్డ్ తదితరులు ఉన్నారు. తాజాగా మరో వ్యక్తిని అరెస్ట్ చేశారు. హర్యానా లోని నుహ్‌లో ఓ అనుమానితుడిని అధికారులు సోమవారం అరెస్ట్ చేశారు. నిందితుడు మేవాట్ జిల్లా టౌరు తహసీల్‌లోని కంగర్కా గ్రామానికి చెందిన మహ్మద్ తారీఫ్‌గా గుర్తించారు. అతడు పాక్ ఏజెంట్లకు భారత సమాచారాన్ని చేరవేస్తున్నట్లు గుర్తించారు. కాగా, నుహ్‌లో ఇప్పటికే ఓ వ్యక్తిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. రజక గ్రామానికి చెందని అర్మాన్‌ను గూఢచర్యం ఆరోపణలపై రెండు రోజుల క్రితం అరెస్ట్ చేశారు. కాగా, ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్ కోసం గూఢచర్యం చేస్తున్నారన్న ఆరోపణలపై ఇప్పటికే దేశవ్యాప్తంగా మొత్తం ఎనిమిది మంది అనుమానితుల్ని అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వారిలో గజాలా (పంజాబ్), యాసీన్ మొహమ్మద్, నోమాన్ ఇలాహి (యుపీ), 26 ఏళ్ల అర్మాన్ (నుహ్), 25 ఏళ్ల దేవేంద్ర సింగ్ ధిల్లాన్ (కైతాల్), మహమ్మద్ ముర్తజా అలీ (జలంధర్), జ్యోతి మల్హోత్రా (హర్యానా యూట్యూబర్), షహజాద్ (యుపీ మొరాదాబాద్) ఉన్నారు. తాజా అరెస్ట్‌తో తొమ్మిది మంది గూఢచారులను అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు అయ్యింది. వీరంతా పాక్ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ ఐఎస్ఐ కోసం పనిచేస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు.తల్లి పాలు తాగి రొమ్ము గుద్దినట్లు–..తమ స్వార్థం కోసం తల్లిలాంటి దేశానికి ద్రోహం చేస్తున్న వాళ్లు వీరంతా అని చెప్పుకోవాలి. యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాతో మొదలుపెడితే.. ఇప్పటి వరకు పాక్ కోసం పని చేస్తున్నట్లు– భావిస్తున్న 11 మంది గూఢాచారులు బయటపడ్డారు. భారత్, పాక్ యుద్ధం తర్వాత పోలీసులు, నిఘా వర్గాలు, ఇతర అధికారుల చేతికి వీరు చిక్కారు. వీరంతా హర్యానా, పంజాబ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వారు కావటం గమనార్హం. ఆ 11 మంది గురించిన వివరాల్లోకి వెళితే.. జ్యోతి మల్హోత్రాది హర్యానాలోని హిసర్. 33 ఏళ్ళ జ్యోతికి సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. ట్రావెలింగ్ వీడియోలు చేస్తూ ఉంటుంది. యూట్యూబ్‌లో ట్రావెల్ విత్ జో పేరిట ఛానల్ ఉంది. ఢిల్లీలోని పాకిస్తాన్ హై కమిషన్‌కు చెందిన డానిష్ అనే ఉద్యోగితో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయంతో పాకిస్తాన్ కోసం గూఢాచారిగా పని చేయటం మొదలెట్టింది. పంజాబ్‌లోని మస్తఫుర్‌కు చెందిన దేవేంద్ర సింగ్ దిల్లాన్ పాటియాల లోని ఖల్స కాలేజీలో ఎమ్ఏ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. కొన్నేళ్ల క్రితం ఇతడికి పాకిస్తాన్ ఇంటెలిజెన్స్, ఐఎస్ఐలతో పరిచయం అయింది. అప్పటినుంచి భారత్‌కు వ్యతిరేకంగా పని చేస్తున్నాడు. మే 12వ తేదీన తన ఫేస్‌బుక్ ఖాతాలో పిస్టోళ్లు, గన్నుల ఫొటోలు పెట్టి అరెస్ట్ అయ్యాడు. పోలీసుల విచారణలో పాకిస్తాన్ కోసం పని చేసినట్లు– ఒప్పుకున్నాడు. తారిఖ్‌ది హర్యానాలోని కంగర్కా గ్రామం. పాకిస్తాన్ కోసం గూఢచర్యం చేస్తున్నాడన్న కారణంతో హర్యానా పోలీసులు, కేంద్ర నిఘా వర్గాలు సంయుక్తంగా కలిసి అతడ్ని అదుపులోకి తీసుకున్నాయి. 23 ఏళ్ల అర్మన్ భారత్, పాకిస్తాన్ యుద్ధం సమయంలో భారత దేశానికి సంబంధించిన విషయాలను పాకిస్తాన్‌కు చేరవేశాడు. హర్యానాలోని నోహ్‌లో ఇతడ్ని అరెస్ట్ చేశారు. 24 ఏళ్ల నౌమన్ ఇల్లహిది ఉత్తర ప్రదేశ్‌లోని కైరానా. నౌమన్ హర్యానాలో సెక్యూరిట గార్డుగా పని చేస్తున్నాడు. ఇతడు పాకిస్తాన్ ఐఎస్ఐతో సంబంధం పెట్టు–కున్నాడు. పాకిస్తాన్‌కు సమాచారం అందించిన ప్రతీసారి డబ్బులు వచ్చేవి. అవి అతడి బావ మరిది అకౌంట్‌లో పడేవి. ఉత్తర ప్రదేశ్‌లోని మొరాదాబాద్‌కు చెందిన షహజాద్ పాకిస్తాన్, భారత్ సరిహద్దు ప్రాంతాల్లో వస్తువుల్ని అక్రమ రావాణా చేస్తుంటాడు. పాకిస్తాన్ ఐఎస్ఐ ఏజెన్సీతో సంబంధం పెట్టుకున్నాడు. నిన్న కూడా దేశానికి సంబంధించిన సమాచారాన్ని పాకిస్తాన్‌కు చేరవేశాడు. దీంతో ఉత్తర ప్రదేశ్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అతడ్ని అరెస్ట్ చేసింది. మహ్మద్ ముర్తాజా అలీ పాకిస్తాన్‌కు చెందిన ఐఎస్ఐతో కలిసి పని చేస్తున్నాడు. పాకిస్తాన్ కోసం పని చేయటం కోసం ఏకంగా ఓ మొబైల్ యాప్‌ను తయారు చేశాడు. గుజరాత్ పోలీసులు ఇతడ్ని అరెస్ట్ చేశారు.

## యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో విస్తుపోయే నిజాలు



**న్యూఢిల్లీ,మే19 (ఆకాంక్ష):** గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో విస్తుపోయే విషయాలు వెల్లడయ్యాయి. పహల్గాం ఉగ్రదాడి జరగడానికి కొన్ని నెలల ముందు ఆమె ఆ ప్రాంతాన్ని సందర్శించినట్లు దర్యాప్తులో తేలింది. అంతేకాదు అక్కడ వీడియోలు తీసినట్లు కూడా అధికారులు గుర్తించారు. ఆ వీడియోలను పాక్ ఏజెంట్ల తో పంచుకున్నట్లు భావిస్తున్నారు. దీనిపై అధికారులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. పాకిస్థాన్‌కు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలతో హర్యానాకు చెందిన ట్రావెల్ వ్లాగర్ జ్యోతి మల్హోత్రాను అధికారులు శనివారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ ఐఎస్ఐతో సంబంధాలున్న న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో జ్యోతి మల్హోత్రాకు సన్నిహిత సంబంధాలున్నట్లు– తెలిసింది. ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడికి దాదాపు మూడు నెలల ముందు ఆమె తరచూ జమ్ము కశ్మీర్‌లో పర్యటించినట్లు– కూడా అధికారులు గుర్తించారు. ఒకసారి చైనాకు కూడా వెళ్లొచ్చినట్లు– తేలింది. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం నెలకొన్న ఉద్రిక్తతల సమయంలో ఆమె డానిష్‌తో టచ్‌లో ఉన్నట్లు– అధికారులు నిర్ధరించారు. జ్యోతిని అతడు ట్రాప్ చేసినట్లు– గుర్తించారు. ట్రావెల్ వ్లాగర్ జ్యోతి.. 'ట్రావెల్ విత్ జో' పేరుతో యూట్యూబ్ ఛానెల్ నడుపుతోంది. కమిషన్ ఏజెంట్ల ద్వారా వీసా పొందిన జ్యోతి 2023లో పాక్‌ను సందర్శించింది. ఆమె ఎవరికీ అనుమానం రాకుండా పాక్ అధికారులకు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నట్లు– తేలింది. ఈ కేసులో జ్యోతి మల్హోత్రా ట్రావెల్ వ్లాగర్‌తో కలిసి పని చేస్తున్నట్లు– గుర్తించారు. మరో ఐదుగురితో కలిసి ముఠాగా ఏర్పడి హర్యానా, పంజాబ్ నుంచి ఇన్ఫార్మర్లుగా వ్యవహరిస్తున్నట్లు– అధికారులు పేర్కొన్నారు. మన దేశంలోని కీలక ప్రాంతాలకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పాక్‌తో పంచుకున్నట్లు తేలింది. అంతేకాదు ఓ పాక్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్‌తో సన్నిహితంగా మెలుగుతున్నట్లు– కూడా తేలింది. అతడితో ఆమె అంతర్జాతీయ ట్రిప్‌కు కూడా వెళ్లింది. ఇండోనేషియాలోని బాలికి విహారయాత్రకు వెళ్లి వచ్చినట్లు– దర్యాప్తు అధికారులు తెలిపారు. జ్యోతిపై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 152 సహా పలు సెక్షన్ల కింద అభియోగాలు మోపారు. ఇక దర్యాప్తులో తాను తప్పు చేసినట్లు– జ్యోతి రాతపూర్వకంగా అంగీకరించినట్లు– సమాచారం. జ్యోతితోపాటు– మరో ఐదుగురి గుట్టు–ను కూడా అధికారులు బయటపెట్టారు.

## నల్లమల డిక్లరేషన్ చారిత్రాత్మకం



**అమ్రాబాద్,మే19(ఆకాంక్ష):** భూమి కోసం ఈ గడ్డపై పోరాటాలు జరిగాయని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది అని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభ బహిరంగ సభలో డిప్యూటీ– సీఎం ప్రసంగించారు. నల్లమల డిక్లరేషన్ సందర్భంగా భట్టి మాట్లాడుతూ..సంక్షేమం కోసం తెచ్చిన గొప్ప కార్యక్రమం ఇదని, అటవీ సంపద ఫలాలు పూర్తిగా గిరిజనులకే దక్కాలని చెప్పారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజన కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, భూములే కాదు వాటిని చదును చేసేందుకు నిధులు ఇస్తున్నామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రతి పైసా ప్రజలకే ఖర్చు చేస్తోందని, నిత్యం ప్రజల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలనే ఈ కార్యక్రమం తెచ్చామని, తమపై చేసే అనవసర విమర్శలను కుట్రలగానే చూస్తామని అన్నారు. సంపద సృష్టిస్తాం.. సృష్టించిన సంపద పేదలకు పంచుతాం..ఇదే తమ నినాదమని భట్టి చెప్పారు. రూ.వెయ్యి కోట్లతో రాజీవ్ యువ వికాసం ప్రారంభి స్తున్నామని, జూన్ 2 న రాజీవ్ యువ వికాసం పత్రాలు కూడా ఇస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ గడ్డపై దశాబ్దాలుగా ఉన్న దున్నేవాడిదే భూమి నినాదాన్ని ఇందిరా సౌర గిరి జిల్లా వికాసం వంటి పథకాల ద్వారా చట్టాలుగా అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క మల్లు అన్నారు.తెలంగాణ గడ్డపై ఉన్న నినాదాలు చట్టాలుగా మారాలంటే మరో 20 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండాలన్నారు. నల్లమల డిక్లరేషన్‌ను తూచా తప్పక పాటించి నాలుగు సంవత్సరాల్లో ఈ రాష్ట్ర గిరిజనులకు ఫలితాలు అందిస్తామని మరోసారి హామీ ఇచ్చారు. ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం ప్రారంభం భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు.. దేశంలోనే గర్వించదగిన గొప్ప కార్యక్రమమని కొనియాడారు. గత ప్రభుత్వంలో గిరిజనులు పంట పండించుకోవడానికి వెళితే మహిళలని చూడకుండా చెట్టు–కు కట్టేసి కొట్టారని.. పురుషులపై పోలీసు కేసులు నమోదు చేశారని ఆరోపించారు. రాష్ట్రం అభివృద్ధి చెంద వద్దని, ఫలితాలు ప్రజలకు అందవద్దని నిత్యం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వంపై ఒక మాట అన్న, కుట్ర చేసిన అది రాష్ట్ర ప్రజలపై కుట్రగానే భావిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. జూన్ 2న గిరిజన యువతకు రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకం ద్వారా 1000 కోట్లు మంజూరు చేయబోతు న్నామని తీపి కబురు చెప్పారు. ఇది పేదల ప్రభుత్వం మన ప్రభుత్వం గుండెల్లో పెట్టు–కొని కాపాడుకోండని పిలుపునిచ్చారు.. ఇందిరా జల వికాసం ఆరంభం మాత్రమే కాబోయే రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో యావత్ క్యాబినెట్ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని నల్లమల్ల సాక్షిగా మాట ఇచ్చారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా ఓ ఉమ్మడి కుటుంబాన్ని, అద్భుతమైన సమాజాన్ని నిర్మించ బోతున్నామని తెలిపారు.

## తెలంగాణలో మరో ఐదురోజులు భారీ వర్షాలు



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** తెలంగాణలో మరో ఐదురోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. రాబోయే మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఐదు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశాలున్నాయని తెలిపింది. సోమవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.మంగళవారం కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. మిగతా జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వానలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. బుధవారం కరీంనగర్ పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వానలు పడే చాన్స్ ఉందని పేర్కొంది.ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో గంటకు 30–40 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని హెచ్చరించింది. అలాగే, గురు, శుక్ర వారాల్లోనూ ఉత్తర తెలంగాణతో పాటు పలు జిల్లాల్లోనూ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది వాతావరణశాఖ. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిశాయి. అత్యధికంగా నారాయణపేట జిల్లా మక్తల్‌లో 8 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది.

## కాళేశ్వరం కమిషన్ గడువు పొడిగింపు



**హైదరాబాద్,మే19(ఆకాంక్ష):** కాళేశ్వరం ప్రాజెక్టు విఆరణ కమిషన్ గడువును ప్రభుత్వం మరోమారు పొడిగించింది. కాళేశ్వరం నిర్మాణంలో జరిగిన అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. మరో రెండు నెలలపాటు– గడువు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జులై నెలాఖరు వరకు గడువు పెంచుతున్నట్లు పేర్కొంది. ఇటీ–వల ఈ కమిషన్ విచారణను పూర్తి చేసింది. త్వరలోనే ప్రభుత్వానికి నివేదికను అందించనుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన లోపాలు, వైఫల్యాలపై గతేడాది నుంచి విచారణ జరిపింది. బ్యారేజీల డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ అంశాలపై విచారించింది. సాంకేతిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై ఇంజినీర్లు, ఉన్నతాధికారులు, ఇతరులను ప్రశ్నించింది. వారి నుంచి అఫిడవిట్లు– తీసుకొని వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది.

# విజయనగరంలో ఉగ్రమూలాల కేసు విచారణ

### నిందితులు ఇద్దరినీ కస్టడీకి కోరుతున్న పోలీసులు



**అమరావతి, మే19 (ఆకాంక్ష):** విజయనగరం లో ఉగ్రమూలాల కేసు విచారణలో పోలీసులు జోరు పెంచారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న సిరాజ్, సమీర్ కస్టడీ కోసం కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేయనున్నారు. ఇద్దరినీ కస్టడీకి ఇస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. నిందితులకు నిధులు ఎవరు సమకూర్చారన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. ప్రధాన సూత్రధారుల గుర్తింపు కోసం దర్యాప్తు ప్రారంభించారు.ఇద్దరికీ సౌదీ అరేబియా నుంచి ఐసిస్ మాడ్యుల్ ఆదేశాలిచ్చినట్లు తెలుస్తోంది. గతంలో రంపచోడవరం అటవీ ప్రాంతంలో వీరు బాంబు పనితీరుపై రిహార్సల్స్ చేసినట్లు– గుర్తించారు. గత 6 నెలల్లో సిరాజ్ 3 సార్లు సౌదీ వెళ్లినట్లు పోలీసులకు వివరాలు అందాయి. అందిన సమాచారాలపై నిర్ధరణకు సిరాజ్, సమీర్‌ను పోలీసులు కస్టడీకి కోరనున్నారు. మరోవైపు విజయనగరంలో ఉగ్రమూలాల కేసులో సంచలన విషయాలు బయటకు వచ్చాయి. ఈ కేసులో నిందితులు సిరాజ్, సమీర్ రిమాండ్ రిపోర్ట్‌లో పోలీసులు కీలక అంశాలు ప్రస్తావించినట్లు– సమాచారం. సమీర్, సిరాజ్ కలిసి అల్‌హింద్ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ సంస్థను స్థాపించారు. ఆరుగురు వ్యక్తులు ఇన్‌స్టా గ్రూప్ క్రియేట్ చేసుకోగా.. ఇందులో సిరాజ్, సమీర్‌తో పాటు– కర్ణాటక, మహారాష్ట్ర యువకులు ఉన్నారని గుర్తించారు. ఈ ఆరుగురి ముఠా 3 రోజుల పాటు– హైదరాబాద్‌లో కలిసే ఉంది. ఐసిస్ హ్యాండ్లర్ సౌదీ నుంచి ఇచ్చే ఆదేశాల అమలుపై వీరు చర్చించారు. సమీర్, సిరాజ్ పేలుడు పదార్థాలను ఆన్‌లైన్‌లో ఆర్డర్ పెట్టారు. యూట్యూబ్‌లో పేలుడు పదార్థాల తయారీ విధానం చూశారు. బాంబులు తయారు చేయాలని ఇద్దరికి సౌదీ నుంచి ఆదేశాలు రాగా.. మిగతా నలుగురికి బాంబులు పెట్టే టార్గెట్లు– గుర్తించాలని ఆదేశాలు వచ్చాయి. మరోవైపు అరెస్టు సమయంలో సిరాజ్ వద్ద భారీగా పేలుడు పదార్థాలు లభించాయి. ఈ కేసు విషయంలో ఎన్ఐఏ అధికారులు విజయనగరం టూటౌన్ స్టేషన్‌కు వెళ్లారు. కేసుకు సంబంధించిన విషయాలపై అక్కడి పోలీసులతో ఎన్ఐఏ అధికారులు మాట్లాడారు. మరోవైపు సమీర్ కాంటాక్టులపై పోలీసులు ఆరా తీస్తున్నారు. సికింద్రాబాద్‌లో లిఫ్ట్ మెకానిక్‌గా పనిచేస్తోన్న సమీర్.. తల్లి, సోదరితో కలిసి సికింద్రాబాద్ బోయిగూడ రైల్ కళారంగ్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఆ కాలనీ వద్ద పోలీసులు నిఘా పెట్టారు.